

# అర్హులకే డబుల్ బెడ్రూం ఇళ్లు.. ఏవోకు వినతిపత్రం..

**నూతనకల్, అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్మించిన 32 డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు గ్రామ సర్పంచ్ అంజపల్లి నర్సమ్మ.. మంగళవారం గ్రామస్థులతో కలిసి సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో ఏవోకు వినతి పంత్రం అందించినట్టు తెలిపారు..

వివరాలు 2లో

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 07 అక్టోబర్ 2026 పేజీలు:14





# ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలం

## - పేదల పిల్లలకు ప్రపంచస్థాయి విద్య : మంత్రి ఉత్తమ్

**గరిడేపల్లి,అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**
పేదల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజల నుంచి మద్దతు ఉందని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తమవైపు రావాలని కోరుతున్నారని,అయితే ప్రజలు తమ ప్రభు త్వానికి అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పరిశీలించారు.

వివరాలు 2లో




# సీఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి...

## - సర్ ప్రక్రియను నిలిపివేయాలి

- డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,- భువనగిరి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యలయం భారీ ధర్నా



**భువనగిరి,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి)**
కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన,ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియకు వ్యతిరేకంగా, భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం,అనిల్ కుమార్ రెడ్డి,మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

వివరాలు 2లో

# ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలం : - డిప్యూటీ సీఎం భట్టి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ ఏర్పాటుతో అధిక నిధులు,వనరులు అందుబాటులోకి వచ్చి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ తాయని ఆశించామని తెలిపారు అయితే గత బీఆర్ఎస్ ప్రభు త్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని భట్టి విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగించి నప్పటికీ పేదలకు సన్న బియ్యం అందించలేకపో యారని అన్నారు. పేదల సంక్షే మం,విద్య,అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో కోటి ఆరు లక్షలకు పైగా పేద కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించ డంతో పాటు 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలో అత్యాధునిక సదుపాయా లతో వంటశాలను ఏర్పాటు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. పేదలకు సంక్షేమం విద్యార్థులకు మెరుగైన విద్య గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గతంలో దొరల పాలనలో ప్రజా సంక్షేమా న్ని విస్మరించి దోచుకోవడానికే ప్రాధాన్య త ఇచ్చారని భట్టి విక్రమార్క విమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని నడిపిస్తోందన్నారు.

### పేదల పిల్లలకు ప్రపంచస్థాయి విద్య

### రూ.200 కోట్లతో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ స్కూల్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పాఠశాల నిర్మాణం తాము కూర్చున్న ప్రదేశంలోనే చరిత్ర సృష్టించేలా అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యాధునిక సదుపాయాలతో,అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తూ,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల సహకారం,ఆదరణను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానానికి హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి లక్షకు పైగా ఓట్ల మెజార్టీ అందించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు పర్యాయాలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మరో మూడు పర్యాయాలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన హుజూర్‌నగర్ ప్రజలే తనకు దేవుళ్లని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు చూపిన ఆదరణ, నమ్మకాన్ని ఎప్పటికీ మరువబోనని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట స్థానం కలిగిన నాయకుడని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాసనసభలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి




పథంలో వేగంగా ముందుకు సాగుతోందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,ఎస్పీ నరసింహా,డిపిఆర్ఓ రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, అధ్యక్షుడు మాజీ ఎంపీపీ పయిడి మర్రి రంగనాథ్,మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్,ఎల్ 27 చైర్మన్ సుందరి నాగేశ్వర్ రావు,హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి,జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజిగౌడ్,మాజీ ఎంపిటిసి పాకాల పరమేష్,ఎంఈఓ ఛత్రు నాయక్,తహసిల్దార్ స్రవంతి, గరిడేపల్లి మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఈ సి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి..

మొదటిపేజీ తరువాయి






ప్రజల ఓటు హక్కును పరిరక్షిం చడంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీ ఈ సి )జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను అరెస్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపా డాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించ డాన్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలను పూర్తి పారదర్శకంగా రూపొందిం చాలని,ఎలాంటి పొరపా ట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్ ప్రక్రియను నిలిపివేసి, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజాస్వా మ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగి స్తామని స్పష్టం చేశారు. అనంతరం సర్ ప్రక్రియపై తమ అభ్యంత రాలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్య క్రమంలో మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి మున్సిపల్ చైర్మన్లువైస్ చైర్మన్లు,ఏ ఎంసి చైర్మన్లు, పి ఏ సి ఎస్ చైర్మన్లు,ఆత్మ కమిటీ చైర్మన్లు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అఖిలపక్షాల నాయకులు ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్రూం ఇళ్లు.. ఏవోకు వినతిపత్రం..

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆమె మాట్లాడుతూ... గ్రామంలో ఇళ్లను నిర్మించినప్పటికీ ఎవ్వరికి ఉపయోగం లేకుండా అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. కూలి పనులు చేసుకుంటున్న పేదలు, భర్తను కోల్పోయి పిల్లలను సాకుతూ అత్యంత దీన స్థితిలో బతుకులీడుస్తున్న వితంతువులు, కనీసం పూరి గుడిసె కూడా లేని నిరుపేదలో ఎంతో మంది గ్రామంలో ఉన్నారని అలాంటి అభాగ్యులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గ్రామంలో నిర్మించిన ఇళ్ల పంపకాల్లో భారీ అక్రమాలు జరిగుతున్నాయని దానికి ఉన్నతాధికారులు అడ్డుకట్టలేయాలని కోరారు.. రాజకీయ సిఫార్సులతో జరిగిన ఈ కేటాయింపులపై ఉన్నతస్థాయి కమిటీతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, అంజపల్లి లక్ష్మయ్య, నగేష్, తిరుమలేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## పట్టభద్రుల ఓటు నమోదు చేసుకున్న దైద రవీందర్ దంపతులు

**నల్లగొండ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, ఆయన సతీమణి స్వప్న నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకున్నారు. ఎంఆర్ఓ యశ్వంత్ సమక్షంలో వారు ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా దైద రవీందర్ దంపతులు మాట్లాడుతూ ప్రతి పట్టభద్రుడు తమ ఎమ్మెల్సీ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



## పిరాటి ఆంజనేయులు మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన పిరాటి ఆంజనేయులు మృతి పట్ల మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మంగళవారం గొట్టిముక్కలలో ఆంజనేయులు భౌతికకాయానికి రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మాజీ సర్పంచ్ అయ్యన్న, ఎరుకలి యాదయ్య, చందు నాయక్, పర్వతాలు, లింగం, బాధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయులు గౌడ్ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటు

### - కాంగ్రెస్ సీనియర్ నాయకుడి భౌతికకాయానికి

### - ఎమ్మెల్యే బాలు నాయక్ నివాళి

**దేవరకొండ, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి) :**

గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిరాటి ఆంజనేయులు గౌడ్ మృతికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నివాళులర్పించారు. మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. పిరాటి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో సేవలందించిన సీనియర్ నాయకుడని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తనదైన సేవలు అందించారని గుర్తుచేశారు.ఆంజనేయులు గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, గొట్టిముక్కల గ్రామానికి తీరని లోటని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఎరుకల పార్వతి వెంకటేష్, కడారి అయ్యన్న, జటావత్ లక్ష్మిపతి, కిన్నెర హరికృష్ణ, ముకురోజు రాజు, ఎరుకల వెంకటయ్య, దేపా జగత్ రెడ్డి, ఈదుల నర్సిరెడ్డి, దేపా మధుసూదన్ రెడ్డి, యెషమోని మల్లేష్, జరుపుల రతన్, చాట్ల శ్రీనుతో పాటు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ సాధించేవరకు పోరాటం ఆగదు

**భువనగిరి,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి)**




ఎల్ఐసి1996బ్యాచ్ ఉద్యోగులకు పెన్షన్స్ సౌకర్యం సాధించేవరకు, ఐసీఈయు ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని సికింద్రాబాద్ డివిజన్,ప్రధాన కార్యదర్శి డి ఎస్ రఘు స్పష్టం చేశారు భువనగిరి బ్రాంచ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ అంశంలో ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలన్నారు కులమతాల పేరుతో ఎల్ఐసి,ఉద్యోగుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలన్నారు. అనంతరం భువనగిరి శాఖ ఎల్ఐసి ఐసీఈయూ నూతన బాడీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఎండి అమిరుద్దీన్,సెక్రటరీగా తుమ్మేటి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎం అనుదీప్, జాయింట్ సెక్రటరీగా సి నర్సింగ్,ఎస్ఎస్ శ్రీనివాస్,ట్రెజరర్ గా కే రాములు, డబ్ల్యూఎస్సీ గా ఝాన్సీ, ఈసీ మెంబర్లుగా బి శంకరయ్య, సరస్వతి, వేణుగోపాల్ అయ్యంగార్, డీసీఎం గా వగ్గు శివ, కే మాధురి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు గుణశేఖర్ , నల్గొండ జిల్లా బాలస్వామి, జావిద్ మెదక్ జిల్లా సెక్రెటరీ శివ పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

### - రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దు

### - చింతపల్లి బయన్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డిమాండ్



**నార్కట్ పల్లి, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**

మండలంలో నీ శేరు బావిగూడెం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను సిపిఐ(ఎం) బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నీరు లేక పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.పంట నష్టాన్ని పరిశీలించి, రైతుల వరి పొలం పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 40 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని తెలిపారు.రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే, నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర పంట నష్టం సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అన్నారు నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని కోరారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులో ఇలాంటి నష్టాలు జరగకుండా సాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, దండు రవి, బొల్లెద్దు సైదులు, ఆమనగంటి ఐలయ్య, దండు శంకర్, శాఖ కార్యదర్శులు దండు నాగరాజు, అలుగుబెల్లి లింగారెడ్డి దండు శ్రీను,దండు శంకరయ్య పులిపెల్లి వెంకట్ రెడ్డి, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గురువుల సేవలకు గుర్తింపు – శాలిగౌరారంలో ఘనంగా ఉపాధ్యాయుల సన్మానం

**నల్లగొండ, అక్టోబర్ 6: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**






విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని శాలిగౌరారం తహసీల్దార్ కేతావత్ మాధవరావు అన్నారు.శాలిగౌరారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాధవరావు మాట్లాడుతూ విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్పే ఉపాధ్యాయులే సమాజంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు.అనంతరం మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు పోలగాని వెంకటేశ్వర్లు, కర్నాటి శ్రీనివాసు, చామల నర్సయ్య, మన్నె దేవయాణి, చింతల నర్సింహా, బెల్లి కృష్ణమూర్తి, చివుట జ్యోతి, కోట మల్లయ్య, మందుల సైదులును శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మందుల సైదులు, జడ్పీ స్కూల్ హెచ్ఎం కోట మల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు, డీసీ మెంబర్ బుడిగె శ్రీనివాసులు, జిల్లా జీఈటీ కో–ఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, కార్యదర్శి కప్పల శ్రీకాంత్, కోశాధికారి మురారిశెట్టి కరుణాకర్, రామడుగు వెంకట్రామ శర్మ, దునక వెంకన్న,జిపివో పిల్లి యాదయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**భువనగిరి,అక్టోబర్6(ప్రజాజ్యోతి,)**

భువనగిరి పట్టణంలోనిరావిభద్రారెడ్డి గార్డెన్స్‌లో,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆధ్వర్యంలో లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సరుకులు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు మరింత సులభంగా అందేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ఎంఆర్ఓ జగన్ మున్సిపల్ కమిషనర్ 31వ,వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్, షఫీక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# యాంటీబయాటిక్స్‌పై అప్రమత్తతే "ఆరోగ్యానికి రక్ష"

## - ఏఎంఆర్‌పై పిల్లాయిపల్లిలో ఫార్మసీ విద్యార్థుల అవగాహన ర్యాలీ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**







యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్)పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో మంగళవారం పిల్లాయిపల్లి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) మార్గదర్శకాల మేరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ఫార్మసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు, నినాదాల ద్వారా యాంటీబయాటిక్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల మందులకు బ్యాక్టీరియా లొంగని పరిస్థితి ఏర్పడి, భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లకు కూడా చికిత్స అందించడం కష్టతరమవుతుందని వివరించారు. అవసరం లేకపోయినా యాంటీబయాటిక్స్ వాడటం, వైద్యులు సూచించిన కోర్సును మధ్యలోనే నిలిపివేయడం, ఇతరులు ఉపయోగించిన మందులను సొంతంగా వినియోగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.యాంటీబయాటిక్స్ కేవలం వైద్యుల సూచన మేరకే తీసుకోవాలని, సూచించిన మోతాదు మరియు కాలవ్యవధిని తప్పకుండా పాటించాలని విద్యార్థులు ప్రజలకు వివరించారు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ పెరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కళాశాల సీఈఓ శ్రవణ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస మూర్తి, సంస్థాగత నోడల్ అధికారి డాక్టర్ బి. ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రజలను కలిసి ఏఎంఆర్ వల్ల కలిగే ప్రమాదాలు, యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం గురించి విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో పిల్లాయిపల్లి గ్రామ సర్పంచ్ పి. మహాలక్ష్మి దానయ్య, డాక్టర్ కె. కిషోర్ గౌడ్, విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ లీడర్‌షిప్ నేషనల్ అవార్డు అందుకున్న రమావత్ నరి నాయక్

**పాలకవీడు, అక్టోబర్ 6(ప్రజా జ్యోతి):**




మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని సూరవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్, పుడిమి సాహితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కుమార్తె, ఎమ్మెల్సీ శ్రీమతి సురభి వాణీదేవి హాజరై వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు.పాలక వీడు మండలం శూన్య పహాడ్ తండాకు చెందిన గిరిజన నాయకులు రమావత్ నరి నాయక్ సామాజిక సేవా రంగంలో అందించిన సేవలను గుర్తించి మహాత్మా గాంధీ లీడర్‌షిప్ నేషనల్ అవార్డుతో సత్కరించారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నరి నాయక్‌కు ఈ అవార్డు లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింతగా సామాజిక సేవ చేయాలని ఆకాంక్షించారు.





# నల్లగొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలో విజేతలకు సన్మానం

**మిర్యాలగూడ, అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలు పూలే భవనం మిర్యాలగూడ నందు ఆదివారం నుండి నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మిర్యాలగూడ యోగా క్లబ్ సాధకులు గుడిపాటి కోటయ్య సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందారు. బహుమతి పొందినయోగసాధకులు గుడిపాటి కోటయ్య ను గురూజీలు మంగళవారం అభినందించారు .ఈ సందర్భంగా యోగా క్లబ్ శిక్షకులు కంచర్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు,కంచర్ల శ్రీనివాసరెడ్డి గురూజీలు మాట్లాడుతూ నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యమే ఈరోజు మనిషికి నిజమైన ఐశ్వర్యమని ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలన్నారు. ఈ యోగాను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతూ అందరికీ మిర్యాలగూడ క్లబ్ ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పైడిమర్రి సురేష్,అంజిరెడ్డి , పరమేష్, భాష, జానపాటి శ్రీనివాస్ అంబటి వీరనారాయణ శీలం చంద్రయ్య, శ్రీనివాస్, మక్ల, శంకర్ నాయక్, బద్దు, కర్నాటి శేఖర్, ఆలంపల్లి శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్,దుర్గాప్రసాద్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్‌లో మాదిగ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలి

## నియామకాల్లో సామాజిక న్యాయం ప్రతిఫలించాలి

## - టీఎంజేఎఫ్ జిల్లా నాయకులు

## కొండమడుగు కృష్ణస్వామి మాదిగ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**




తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యుల నూతన నియామకాల్లో సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించేలా రొటేషన్ విధానాన్ని అమలు చేసి, మాదిగ, అనుబంధ ఉపకులాలకు చెందిన అర్హత, అనుభవం కలిగిన జర్నలిస్టులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని టీఎంజేఎఫ్ జిల్లా నాయకులు కొండమడుగు కృష్ణస్వామి మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ-ఎస్టీ కమిషన్ ప్రస్తుత పదవీకాలం ముగిసిన నేపథ్యంలో చేపట్టనున్న నూతన నియామకాల్లో మాదిగ జర్నలిస్టులను చైర్మన్, సభ్యులుగా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, అణగారిన వర్గాల గొంతుకను ప్రభుత్వానికి చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ఇప్పటివరకు జరిగిన నియామకాలకు భిన్నంగా రొటేషన్ విధానాన్ని అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించాలని కోరారు. సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా ప్రభుత్వ నియామకాల్లోనూ ప్రతిఫలించాలని కృష్ణస్వామి అన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

**నల్లగొండ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

శాలిగౌరారం ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ నిమ్మల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని భైరవునిబండ గ్రామంలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్బన్ మీట్ సంస్థ సీఈఓ పవాని, సిబ్బంది పాల్గొని రైతులకు పలు సూచనలు అందించారు. తక్కువ నీటి లభ్యతతో అధిక దిగుబడులు సాధించేందుకు అనువైన ఆరుతడి పంటల సాగు, తక్కువ ఖర్చుతో పంటల ఉత్పత్తి, రసాయన కాలుష్యాన్ని తగ్గిస్తూ నాణ్యమైన పంటలు పండించే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఇతర ఇన్‌పుట్‌లను తక్కువ ధరకు అందించేందుకు సంస్థ తరపున ముందుకు వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భైరవునిబండ సర్పంచ్ నరిగే యాదయ్య, మాజీ సర్పంచ్ శంబయ్య, దండ శ్రీనివాస్‌రెడ్డి, దండ కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, రత్నాచారి, కదారి అంజయ్య, నరేష్, మహేందర్‌రెడ్డి, రాంబాబు, ఆకుల యాదయ్య, మొగుళ్ల రాములు, నిమ్మల మల్లయ్య, చాద జితేందర్‌రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.






# సహచరుడి జ్ఞాపకార్థం..



## - బధిరుల పాఠశాలలో మొక్కలు నాటి, పండ్లు పంచిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, 14వ వార్డు మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని బధిరుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటుతో ఆకస్మికంగా గతేడాది మృతి చెందిన సహచర మిత్రుడి కోసం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాఠశాలలో మొక్కలను నాటారు. విద్యార్థులకు స్వయంగా ఆహార పదార్థాలు వడ్డించడంతోపాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధిర విద్యార్థులతో మమేకమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, అవంతిపురం సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్, కౌన్సిలర్ ఆడోత్ అశోక్, నాగు నాయక్, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపులను నియంత్రించండి..!
## ఎక్సైజ్ అధికారులకు బిజెపి నాయకుల వినతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ పట్టణంలో విచ్చల విడిగా పెరిగిపోతున్న బెల్టు షాపులను నియంత్రించాలంటూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం బిజెపి మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్షుడు బంటుగిరి ప్రధాన కార్యదర్శిలు కొంగరి వెంకటరమణ మూల రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా బంటు గిరి మాట్లాడుతూ పట్టణం లో కళాశాలలు, పాఠశాలలు మరియు దేవాలయ పరిసరాలలో పుట్టగొడుగుల్లా వెలిసిన బెల్ట్ షాపుల వల్ల పట్టణ ప్రజలు విద్యార్థిని, విద్యార్థులు,భక్తులు తీవ్ర అసహనానికి, ఇబ్బదులకు గురవుతున్నారు. ఈ బెల్ట్ షాపుల మందు మద్యం మత్తులో ప్రతిరోజు మందుబాబులు ఘర్షణలకు దిగుతూ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే పట్టణంలో ఉన్న అన్ని బెల్ట్ షాపుల మీద చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కొండేటి సరిత,జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి, జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మారెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజు, కంచుకొమ్ముల వేణు, బొట్టు సోములు, చిలుకూరి వెంకటేశ్వర్లు, కవితా రెడ్డి, కోడి ప్రవీణు,బంటు యాదగిరి,దాసరి శివరాం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,అక్టోబర్6(ప్రజా జ్యోతి)**



రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన మైనంపాటి సైదిరెడ్డి కుటుంబానికి పార్టీ,అన్ని వేళలా అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు చెందిన సైదిరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందడం బాధాకరమని, ఆయన ఆకస్మిక మరణం పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హాలియాలోని సైదిరెడ్డి నివాసానికి చేరుకొని మృతుడి పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, ఈ కష్టసమయంలో కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్ వర్కాల సుధాకర్ రెడ్డి,వర్కాల మల్లారెడ్డి,గౌస్,దండ రామ్ రెడ్డి, చలకాని గోవర్ధన్,హరి, విద్యాసాగర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# గతంలో 56 వేలు.. ఈసారి 75 వేల మెజార్టీ దాటుతాం.!

## - కష్టపడే ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం
## - నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి
## - నియోజకవర్గ పరిధిలో 93,294 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**హాలియా,అక్టోబర్6(ప్రజా జ్యోతి):**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించి, తిరుగులేని శక్తిగా అధికారంలోకి రావడం ఖాయమని స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, అభివృద్ధి-సంక్షేమాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని అభివర్ణించారు. 'ప్రజా పాలన'లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల లబ్ధిదారులకు 93,294 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్డులు కేవలం సరుకుల పంపిణీకే పరిమితం కాకుండా, పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.అలాగే,నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడిస్తూ,అర్హులైన ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు 56 వేల ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ను ఆదరించారని గుర్తుచేసిన ఆయన.. రాబోయే ఎన్నికల్లో ఆ రికార్డును తిరగరాసి 75 వేలకు పైగా భారీ మెజార్టీతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుతం చల్లటి వానలా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు, కార్యకర్తల ఉత్సాహం రాబోయే ఎన్నికల నాటికి ప్రచండ తుఫానులా మారబోతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాక్షేత్రంలో అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారి త్యాగాలకు తగిన గుర్తింపు లభిస్తుందని భరోసానిచ్చారు. నాగార్జునసాగర్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రాబోతోందనే నిజాన్ని ప్రతిపక్షాలు ఇప్పటికైనా గుర్తించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి,డీఎస్పీ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకత్ సత్యం,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు రావుల చంద్రశేఖర్ యాదవ్, విజయ్ కుమార్ గౌడ్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్,చిట్టిప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్, మర్ల చంద్రారెడ్డి,బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# కార్పొరేట్ తరహా లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జప్తివీరప్పగూడెంలో స్థల పరిశీలన





**మిర్యాలగూడ,అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి):**

కార్పొరేట్ స్థాయిని తలపించే రీతిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై మంగళవారం ఆయన మిర్యాలగూడ మండలం, జప్తి వీరప్పగూడెం గ్రామంలోని సర్వే నంబర్ 214లో సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి అనువుగా ఉన్న స్థల వివరాలు,సంబంధించిన లే అవుట్లు, భూ రికార్డుల వివరాలన్నిం టినీ సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.స్థలానికి సంబంధించిన రికార్డు లను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత వస్తుందని, అందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ పాఠశాలల్లో 2,500 మంది విద్యార్థులకు ఓకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా తరగతి గదులు, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్, ల్యాబ్లు, లైబ్రరీ, ఆట స్థలాలు, ఇలా అన్ని సౌకర్యాలను కల్పించి కార్పొరేట్ తరహాలో వీటిని తీర్చిదిద్దనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి రవికుమార్ ,ఆర్ ఐ రామకృష్ణ , ఆర్ ఐ కృష్ణయ్య, డిప్యూటీ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేయర్లు శ్రీనివాస్, సైదులు, నరసింహ , కలెక్టర్ వెంట ఉన్నారు.

# మిర్యాలగూడకు 24 గంటల తాగునీరు అందించే లక్ష్యంతో...

# అమృత్ 2.0 పనులు

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### పనుల పరిశీలన, వేగవంతం చేయాలంటూ ఆదేశాలు



మిర్యాలగూడ, అక్టోబర్ 06.(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణ ప్రజల తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రతి ఇంటికి 24 గంటల పాటు నాణ్యమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతోచేపట్టిన పనులే అమృత్ స్కీమ్ 2.0 పనులని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) అన్నారు. మంగళవారం పనులను క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. పెద్ద దేవులపల్లి వద్ద అమృత్ 2.0 పథకం ద్వారా నిర్మిస్తున్న నూతన పంప్ హౌస్ మరియు నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులోపు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మిర్యాలగూడ పట్టణం లో వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 12 నూతన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పట్టణ ప్రజలకునిరంతరాయంగా 24 గంటల తాగునీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణం లో తాగునీటి సమస్య గతంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారంఅందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమృత్ 2.0 పథకం పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఇ వెంకటేశ్వర్లు , ఇతర అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి యోగా పోటీల్లో మెరిసిన తోపుచర్ల "నక్షత్ర"

మాడ్గులపల్లి అక్టోబర్ 6: ప్రజా జ్యోతి



ఇటీవల నల్గొండ జిల్లా స్థాయిలో జరిగిన యోగా పోటీల్లో మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిను వల్లపుదాసు సైదులు-జానకి దంపతుల గారాలపట్టి వల్లపుదాసు నక్షత్ర అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. నల్లగొండలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో నక్షత్ర తన యోగాసనాలతో అందరినీ ఆకట్టుకుని ప్రథమ స్థానంలో నిలిచింది. యోగాసనాల్లో అనేక మెలకువలను ప్రదర్శించిన నక్షత్రకు బహుమతి ప్రధానోత్సవంతో పాటు నిర్వాహకులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన సంక్షేమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నక్షత్ర విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ యోగా పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, నక్షత్ర తల్లిదండ్రులు సైదులు హర్షం వ్యక్తం చేశారు. నక్షత్ర సాధించిన ఈ విజయంతో తమకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలనిఆకాంక్షించారు. జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన నక్షత్రను మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ లతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

# కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా పాలకూర్ల రాజుగౌడ్

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి): మండలంలోని జలాల్‌పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ ఆధ్వర్యంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్ల మహేష్ నేతృత్వంలో కమిటీ ఎన్నిక జరిగింది.యూత్ అధ్యక్షుడిగా పాలకూర్ల రాజుగౌడ్, ఉపాధ్యక్షుడిగా శాపాక బాల నరసింహ, కార్యదర్శిగా గంజి రాజేశ్వర్, కోశాధికారిగా గుండ్ల అరుణ్, ప్రచార కార్యదర్శిగా రేవెల్లి శ్రీకాంత్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, పాలకూర్ల ఆగయ్య గౌడ్, దేవాలయ చైర్మన్ కేసారం సురేందర్ రెడ్డి, గుండ్ల శ్రీరాములు, శాపాక బిక్షపతి, శాపాక శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు పాలకూర్ల ఉపేందర్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు కేసారం శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు బైరు శివాజీ గౌడ్, శాపాక బాలమణి, శ్యామ్ కేసారం, నరేందర్ రెడ్డి, గడ్డం నవీన్, కంది మహేందర్ రెడ్డి, శాపాక స్వామి, వర్ల శ్రీకాంత్ రెడ్డి, మహంకాళి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనలో ప్లకార్డులతో నిరసన

చింతలపాలెం, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి): పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామం నెమలిపురి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రుల పర్యటన సందర్భంగా గ్రామస్తులు ప్లకార్డులు ప్రదర్శించారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నిర్వాసితులైన 110 కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద కేవలం రూ. 1.25 లక్షలు మాత్రమే చెల్లించిందని, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని నిర్వాసితులకు రూ.10 లక్షల వరకు పరిహారం అందించారని తెలిపారు. పులిచింతల వద్ద నెమలిపురి, వజినేపల్లి గ్రామాల సరిహద్దులోని సర్వే నంబర్లు 318, 52లో ప్రభుత్వ అటవీ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నామని గ్రామస్తులు తెలిపారు. అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పులిచింతల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ప్రభుత్వానికి లభించే పన్నుల ఆదాయం, సీఎస్ఆర్ నిధుల్లో స్థానిక గ్రామాలకు తగిన వాటా కేటాయించాలని కోరారు. పులిచింతల ప్రాజెక్టు కాలనీ, నెమలిపురి గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జలవిద్యుత్ కేంద్రంలో స్థానిక నిర్వాసిత గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొమ్ము రమేష్, రుద్రపంగు రమేష్, రుద్రపంగు పుష్పానంద్, పూజ దేవస్వామి, కొమ్ము సీతారాము, కొమ్ము అజయ్, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కొమ్ము వెంకటరమణయ్య, రుద్రపంగు శ్రీను తదితర యువకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.



# డిమాండ్‌కు దీటుగా విద్యుత్ సరఫరా

## - 20 వేల మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్

## - 8 వేల మెగావాట్ల అదనపు భారం ఉన్నా కోతలు లేవు

## - పులిచింతల జలవిద్యుత్ కేంద్రాన్ని పరిశీలించిన భట్టి, ఉత్తమ్







**చింతలపాలెం, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా నిరంతర సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. చింతలపాలెం మండలంలోని పులిచింతల జలవిద్యుత్ కేంద్రాన్ని మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ఇదే సమయంలో రాష్ట్ర పీక్ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లుగా ఉండగా, ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గి జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో దాదాపు 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని తెలిపారు. జలవిద్యుత్ ప్రాజెక్టుల్లోని యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయని, నీటి లభ్యత తగ్గడం వల్లే ఉత్పత్తి తగ్గిందని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. గృహ వినియోగదారులకు 24 గంటల విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్న భట్టి, అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. జలవిద్యుత్ ఉత్పత్తి కోసం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పులిచింతలతో పాటు చింతలపాలెం మండల ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపడతామని తెలిపారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని, కాంట్రాక్టు ఉద్యోగాల పునరుద్ధరణపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జెన్‌కోతో పాటు ఇతర సంస్థల సీఎస్‌ఆర్ నిధులను మండల అభివృద్ధి, ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ, ఎస్ఈ దేశ్యా నాయక్, జెన్‌కో అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గూడానికి తాగునీటి అందించిన చరిత్ర కెసిఆర్ ప్రభుత్వం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

**ఆలేరు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చాక గుడారానికి తండాలకు నీరు అందించడానికి ముఖ్యంగా ముందున్న వ్యక్తి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుణ్యమని మాజీ ఆలేరు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నెలకొంది అని గుర్తు చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో కనీసం తాగునీటి ఎద్దడి సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దృష్టి సాధించడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తాగునీటి కోసం ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోలేని అసమార్థత నెలకొందన్నారు. నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంతో గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమ గాలిలో దీపంలా మారిందన్నారు. సుమారు 60 నుండి 70 గురుకుల పాఠశాలలో వసతులు దుర్భరంగా మారిన దుస్థితి చూసి మంత్రులు ముఖ్యమంత్రి పట్టించుకున్న పాపానలేదని గుర్తు చేశారు. ఎరువులు విద్యుత్ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దాచుకోవడం దోచుకోవడం ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం అక్రమంగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, మామిడాల భానుచందర్, పరిధి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు

## తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి - ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క







**మునగాల అక్టోబర్06 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్ కమ్యూనిటీ కిచెన్‌కు ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని ఇంటి వద్ద వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

**సంక్షేమం ఉచితం కాదు.. పెట్టుబడే**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడిగా అభివర్ణించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలన్నింటి అంతిమ లక్ష్యం పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమేనని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

**బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్తు లేదు**

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చేస్తున్న ప్రకటనలపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో స్పందించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ వస్తామని చెబుతున్నారని, అసలు ఏం చేయడానికి వస్తున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను ఆపడానికి వస్తారా? సన్నబియ్యం పంపిణీ నిలిపివేయడానికి వస్తారా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆపడానికి వస్తారా? మహిళల వడ్డీలేని రుణాలు నిలిపివేయడానికి వస్తారా? పేద విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సాయాన్ని ఆపడానికి వస్తారా? అని భట్టి ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబం తమ కుటుంబానికి భద్రత ఉందనే ధైర్యంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన పథకంగా ఇందిరమ్మ కుటుంబ బీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---



## బోరుతో తీరిన దాహం!ఎస్సీ కాలనీలో తాగునీటి కష్టాలకు చెక్

**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి:**

మండలంలోని తెల్లబల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కొంతకాలంగా నీటి ఇబ్బందులు ఎదుర్కొం టున్న కాలనీ వాసులు సమస్యను సర్పంచ్, ఉపసర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు నూతన బోరును ఏర్పాటు చేయించారు. బోరు అందుబాటులోకి రావడంతో తాగునీటి సమస్య తీరింది. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

బుధవారం 07 అక్టోబర్ 2026

# మూటకొండూర్ సేవా జ్యోతి బైకు ర్యాలీ

**ఆలేరు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**

భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలోసేవా సంకల్ప అభియాన.లో భాగంగా అక్టోబర్ 7న నిర్వహించే సేవాజ్యోతి బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని మండల ఇన్చార్జి మచ్చ వివాకర్.అధ్యక్షన సన్నాహక సమావేశం నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ 25 సంవత్సరాల సేవ మరియు సమర్పణ అభివృద్ధి చెందిన భారతదేశం అవుతున్నందున యువత అధిక సంఖ్యలో పాల్గొని అక్టోబర్ 7న జరిగే సేవా జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్ గౌరవ వార్డు సభ్యులు రేగు మల్లేష్ ఆలేటి నాగరాజు సీనియర్ నాయకులు బాల నరసింహులు శనిగరం ప్రదీప్ భూమండ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ సమస్యలకు చెక్.. రైతులకు నాణ్యమైన విద్యుత్

**- 5 ఎంవీఏ స్థానంలో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**
**- రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం :**
**- సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి:**

అధిక లోడుతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఎదుర్కొంటున్న రైతుల ఇబ్బందులను తొలగించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో తరచూ బ్రేక్‌డౌన్‌లు ఏర్పడుతున్న నేపథ్యంలో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8 ఎంవీఏ సామర్థ్యం కలిగిన నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు లేకుండా నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిలు కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.మండల విద్యుత్ అధికారి గణేషన్ మాట్లాడుతూ నూతన 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో అధిక లోడ్ సమస్యలు తగ్గి, సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడర్లకు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు నిరంతరాయంగా నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు శాఖ తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో బృందావనపురం సర్పంచ్ కంభంపాటి సరిత చైతన్య, అసిస్టెంట్ ఇంజనీర్ బిక్షపతి, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, లైన్‌మెన్ వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ ఎల్లయ్యతో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# 59 వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్టిక్ ఖో -ఖోకు ఎంపికైన జానపాటి అనిల్

**నిడమనూరు ,అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల పరిధిలోని సూరేపల్లి గ్రామానికి చెందిన ఎర్రయ్య-ఎల్లమ్మ దంపతుల కుమారుడు జానపాటి అనిల్ అక్టోబర్ నాలుగో తేదీన జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో నల్లగొండ ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో మంచి ప్రతిభను చూపినందుకు రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.గతంలో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల లో చదువును కొనసాగిస్తూ ఖో-ఖో పై ఇష్టంతో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాడు. ప్రస్తుతం నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఈ నెల లో హాలియా పట్టణంలో జరిగే 59 వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖో -ఖో ఛాంపియన్షిప్ లో నల్గొండ జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.కోచ్ ల శిక్షణలో మెరుగైన మెలకువలు నేర్చుకొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం అని అన్నారు. ఆయనను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.





# శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం

**నార్కట్ పల్లి, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రంలో దుర్గ భవాని దీక్ష స్వాములకు మైనార్టీ సోదరులు ఎస్.కె యాకూబ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భవాని దీక్ష స్వాములు నడింపల్లి శ్రవణ్ కుమార్, వడ్డేపల్లి నాగరాజ్, పెరుమాళ్ళ రవి, తేళ్ల పూర్ణచంద్ర, పుల్లెంల శివ, బోడ వేణు, ప్రజ్ఞా పురం శివ, చింతపల్లి చెర్రీ, సాయిని సిద్దు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో అలసత్వం వద్దు: తహసిల్దార్

**నూతనకల్, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**

నిర్దేశించిన సమయంలో సర్ ప్రక్రియను పూర్తి చేయాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు బిఎల్ఓ, సూపర్వైజర్లను కోరారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ, సూపర్వైజర్లకు సమావేశం నిర్వహించి మాట్లాడారు.. నో మ్యాపింగ్, ఓటర్ లిస్టులో లాజికల్ వ్యత్యాసములు ఉన్న ఓటర్ల వివరాలను, సర్ డాక్యుమెంట్ల సేకరణ, క్లెయిమ్స్ అభ్యంతరాలను పరిశీలించారు.. అనంతరం పట్టభద్రుల ఎన్నికల దరఖాస్తులను ఫారం 18 ద్వారా స్వీకరించడం వంటి విషయాలపై అవగాహన కల్పించి నిర్దేశించిన సమయంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు..



# యువతకు అండగా..

## మాట నిలబెట్టుకున్న తిరుపతమ్మ సుధీర్

### - సమస్య చెబితే చాలు.. పరిష్కారం చూపే నాయకత్వం

### - పోలీస్ ఉద్యోగార్థుల కోసం హైస్కూల్ మైదానం శుభ్రం..

**నడిగూడెం, అక్టోబర్ 06, ప్రజా జ్యోతి:**



యువత సమస్యను తన సమస్యగా భావించి వెంటనే పరిష్కరించడంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. పోలీస్ నియామకాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఇబ్బందిగా మారిన స్థానిక హైస్కూల్ మైదానాన్ని డోజర్ సహాయంతో శుభ్రం చేయించి, వారి సాధనకు మార్గం సుగమం చేశారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన యువతీ యువకులు ప్రతిరోజూ ఈ మైదానంలో రన్నింగ్, జంపింగ్, వాకింగ్ వంటి వ్యాయామాలు చేస్తున్నారు. అయితే మైదానంలో పిచ్చిచెట్లు పెరగడంతో పాటు రాళ్లు తేలి, గుంతలు ఏర్పడటంతో ప్రమాదకరంగా మారింది. దీంతో రన్నింగ్ చేసే సమయంలో గాయాలయ్యే ప్రమాదం ఉందని యువకులు, మార్నింగ్ వాకర్స్ చైర్‌పర్సన్ తిరుపతమ్మ సుధీర్ దృష్టికి తీసుకెళ్లారు. యువత విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఆమె డోజర్‌ను ఏర్పాటు చేసి మైదానాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు. దీంతో పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాధన చేసుకునే అవకాశం ఏర్పడింది. సమస్యను చెప్పిన వెంటనే స్పందించి పరిష్కరించిన చైర్‌పర్సన్‌కు యువత, మార్నింగ్ వాకర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ యువత పట్టుదలతో సాధన చేసి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుకునే నిరుపేద విద్యార్థులకు తన వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు, ఎండి సమద్, మేకపోతుల దినేష్, మేకల సాయి, వీరబాబు, రిటైర్డ్ ఉద్యోగులు మండవ వెంకటేశ్వర్లు, రణబోతు అప్పిరెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవే మాధవ సేవ..

## ఘనంగా మబ్బు మహేష్ జన్మదిన వేడుకలు

**గుండాల, అక్టోబర్06 (ప్రజా జ్యోతి) :**

మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫౌండేషన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. మానవ సేవయే మాధవ సేవ" అనే నినాదంతో మబ్బు మహేష్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కుటుంబంలో మరణం సంభవించిన పేద కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో ఒక్కో కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం, విద్యార్థులకు క్రీడా దుస్తులు, అన్నదాన కార్యక్రమాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సహాయ కార్యక్రమాలను గుండాల మండలంతో పాటు ఆలేరు నియోజకవర్గ పరిధిలోనూ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు సమాజం పట్ల బాధ్యత, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే ఆలోచనను చాటిచెప్పేలా సాగాయి. ప్రజా జీవితంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న మబ్బు మహేష్‌కు ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య ఖర్చులకు భరోసా..

## రూ.2.50 లక్షల ఎల్ఓసీ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**



మండలంలోని పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన సుక్క నరేష్ స్పైన్ ఆపరేషన్ కోసం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. దీంతో నరేష్ కుటుంబానికి వైద్య ఖర్చుల విషయంలో ఊరట లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ల మహాలక్ష్మి దానయ్య, వార్డు సభ్యులు తోట శ్రీనివాస్, బి.రెడ్డి అలేఖ్య సందీప్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె భూషణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అందెల మహేష్‌యాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలు కంజాల గణేష్, బండి శేఖర్, సుక్క రాజు, చుక్క రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు బిసి గురుకుల పాఠశాల వేంపాడు విద్యార్థులు ఎంపిక..

**నిడమనూరు,అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):**

హనుమకొండ లోని ఎల్.బి. కాలేజీ ఆవరణలో ఈనెల 16, 17 తేదీల్లో జరగనున్న "11వ తెలంగాణ రాష్ట్ర (అండర్-13) మిని సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026-27 (బాలుర విభాగం)" పోటీలకు వేంపాడు మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే. రాజశేఖర్ తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నల్గొండలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు.

**-రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు:**

పి. సిద్దు,బి. శ్రీనివాస్,ఏ. మల్లికార్జున్,ఆర్. సందీప్ కుమార్, కే. అక్షిత్,కే. లతీఫ్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారికి ప్రతిరోజూ క్రమశిక్షణతో శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు (పి.ఇ.టి) ఎల్. మురహరిని పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల ,కే. రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు..హనుమకొండలో జరగబోయే రాష్ట్ర



స్థాయి పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ ప్రదర్శించి విజేతలుగా నిలిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు కే. రాజశేఖర్ (ప్రిన్సిపాల్) & ఉపాధ్యాయ బృందం,తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కరువు నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

## -రైతు సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో డిమాండ్

**హుజూర్ నగర్ అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఒక్కవంతుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లోని హనుమా లింగయ్య భవన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి కంబాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కరువు ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పంటలను కాపాడేందుకు ఎడమ కాలువ ద్వారా తక్షణమే 6 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరారు. 24 గంటల పాటు నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ అందించాలని, ఎండిన వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, మిర్చి, పత్తికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.బీడు భూములు, అపరాలు, కూరగాయల పంటలకు ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం ఇవ్వాలని, జాతీయ విపత్తుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఏడాది పొడవునా కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రానికి



నివేదిక పంపాలని సూచించారు. అనంతరం కరువు నివారణ చర్యలపై ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కాకి అజయ్, మేకల కనకారావు, రేపాకుల మురళి, దొడ్డ వెంకటయ్య, కొప్పోజు సూర్యనారాయణ, బొల్లు ప్రసాద్, చిన్నగాని సైదులు, సారెడ్డి పాపిరెడ్డి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకట్‌నారాయణ, జడ వెంకన్న, బంటు శ్రీనివాస్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా జ్యోతి బైకు రాలిని విజయవంతం చేయాలి

**ఆలేరు అక్టోబర్ 6(ప్రజా జ్యోతి)**

సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అక్టోబర్ 7న నిర్వహించే సేవా జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బిజేవైఎం ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీతో స్థానిక యాదాద్రి భువనగిరి జిల్లాలో సాయిబాబా టెంపుల్ నుండి ప్రిన్సు కార్నర్ వరకు నిర్వహించే బైకు ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీజేవైఎం మండల అధ్యక్షులు మంత్రి సాయి ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పేరపూ ఆనందు, ఐదో వార్డు కౌన్సిలర్ సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ మనోజ్ దుర్గ ప్రసాద్ గౌరవదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పిరాటి ఆంజనేయులు మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి) :**

గొట్టిముక్కల గ్రామానికి చెందిన పిరాటి ఆంజనేయులు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మంగళవారం గొట్టిముక్కలలో ఆంజనేయులు భౌతిక కాయానికి రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మాజీ సర్పంచ్ అయ్యన్న, ఎరుకలి యాదయ్య, చందు నాయక్, పర్వతాలు, లింగం, బాధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# పీహెచ్‌సీల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి..

## - చెత్త పేరుకుపోకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి..

## - జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

## - డెంగ్యూ నివారణపై ప్రత్యేక దృష్టి.. ఆశా కార్యకర్తలు ప్రజల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలి..







**నల్గొండ అక్టోబర్ 6.(ప్రజా జ్యోతి):**

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని ఓపీ వివరాలు, రోగుల నమోదు, డెంగ్యూ, పాము కాటు కేసులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, డ్రగ్స్ రిజిస్టర్ తదితర రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రస్తుతం నమోదవుతున్న వ్యాధుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జలుబు, దగ్గు తదితర సీజనల్ వ్యాధుల కేసులు ఎక్కువగా వస్తున్నాయని వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు.

**డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలి..**

గ్రామాల్లో డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి అవకాశం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారిని ఆదేశించారు.

**ప్రజల ఆరోగ్యంపై ఆశాలు దృష్టి పెట్టాలి..**

ఆశా కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త తన డైరీలో ప్రజల ఆరోగ్య సమస్యలు, గర్భిణులు, ఇతర ముఖ్యమైన ఆరోగ్య వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గర్భిణులను అవసరమైన సమయంలో ఏరియా ఆసుపత్రికి తరలించేలా ముందస్తుగానే అవగాహన కల్పించాలని సూచించారు.

**నీటి పొదుపుపై అవగాహన కల్పించాలి..**

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. అదేవిధంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజలకు, అర్హులైన బాలికలకు అవగాహన కల్పించి టీకాలు వేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పీహెచ్‌సీలోని అన్ని రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ హేమలత, ఇన్‌చార్జి ఎంపీడీవో జ్యోతి, హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి.సుచరిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్.ప్రవీణ్, సూపర్‌వైజర్ శాంతమ్మ, రికార్డు అసిస్టెంట్ బి.సోములు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సునీత కుటుంబానికి ఆర్థిక చేయూత

**గరిడేపల్లి, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**

రాయినిగూడెం గ్రామపంచాయ తీ ఫీల్డ్ అసిస్టెంట్ సునీత అకాల మృతితో కుటుంబానికి గరిడేపల్లి మండల పరిషత్ సిబ్బంది అండ గా నిలిచారు.ఎంపీడీవో ఆర్. సరోజ ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది,పంచాయతీకార్యదర్శులు,ఉపాధిహామీ సిబ్బంది సమకూర్చిన ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ సహాయాన్ని ఆమె కుమారుడికి అందజేశారు.అంత్యక్రియల ఖర్చుల కోసం ఈ మొత్తాన్ని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగాపురం సర్పంచ్ బత్తిని అంజయ్య, రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్, మాజీ ఎంపీటీసీ బల్లూరి సందీప్,ఏపీవోలు లావుడి సూరనాయక్, రాయికింది సురేష్,వీబీజీ రామ్‌జీ,ఈసీ సుజాత,టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.



# యుద్ధరహిత ప్రపంచం.. మానవాళి మనుగడే లక్ష్యం..

## శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి..

## ఏఐపిఎస్ఓ జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య.

## అక్టోబర్ 10న నల్లగొండలో ఏఐపిఎస్ఓ జిల్లా 4వ మహాసభ..

**నల్లగొండ అక్టోబర్ 6.(ప్రజా జ్యోతి):**




ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా గొంతెత్తి, యుద్ధాలను నిలిపివేసి శాంతిని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపిఎస్ఓ) జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య పిలుపునిచ్చారు. అక్టోబర్ 10న నల్లగొండలో నిర్వహించనున్నఏఐపిఎస్ఓ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు..ప్రపంచ శాంతి అనేది ఆకాశం నుంచి దిగుమతి చేసుకునే వస్తువు కాదని, మానవులంతా ఐక్యంగా, చైతన్యవంతంగా పోరాడి సాధించుకోవాల్సిన హక్కు అని అన్నారు. యుద్ధాలు మానవాళికి తీవ్ర నష్టాన్ని కలిగించడంతో పాటు దేశాల అభివృద్ధిని కూడా వెనక్కి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఏఐపిఎస్ఓ జిల్లా అధ్యక్షవర్గ సభ్యులు అనంతుల శంకరయ్య, కట్టా వెంకటరెడ్డి, గుర్రం వెంకటరెడ్డిలు మాట్లాడుతూ.. యుద్ధాలు మారణహోమానికి, విధ్వంసానికి దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల కారణంగా అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని, ప్రజలునిరాశ్రయులవుతున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొల్పేందుకు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు, యువతతో పాటు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ప్రపంచ శాంతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని వారు కోరారు. వాయు, నీరు, భూమి కాలుష్యం పెరుగుతుండటంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని తెలిపారు. ప్రకృతి పరిరక్షణకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అక్టోబర్ 10న నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న పి ఆర్ టి యు భవనంలో ఏఐపిఎస్ఓ నల్లగొండ జిల్లా 4వ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మహాసభకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్., నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగాహాజరుకానున్నారని తెలిపారు. ప్రపంచ శాంతిని కోరుకునే ప్రతి ఒక్కరూ మహాసభకు హాజరై జయప్రదం చేయాలని ఏ ఐపిఎస్ ఓ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాంతి సంఘం నాయకులు శ్యామల నాగసేన రెడ్డి,కోమటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి, బుక్క ఈశ్వరయ్య,కస్తాల వెంకన్న,ముండ్ల ముత్యాలు, తెల్లగమళ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.